RNI NO:APTEL/2018/76747

# నవతరం
తెలుగు దిన పత్రిక
NAVATARAM TELUGU DAILY
ఎడిటర్ : శిరిగిరి వరదరాజు

పబ్లిషింగ్ : రాజమహేంద్రవరం సంపుటి : 11 సంచిక : 322 AP/TEL/2018/76747 మంగళవారం 30 - 12 - 2025 పేజీలు : 04 వెల : 01 రూ..

Published From: Srikakulam, Parvathipuram Manyam,Vizianagaram,Visakhapatnam,Alluri Sitharama Raju,Anakapalli,Kakinada,East Godavari ,Konaseema,Eluru,West Godavari,NTR,Krishna,Guntur,Bapatla,Nellore,Prakasam,Kurnool,Nandyal,Sri Sathya Sai,YSR,Annamayya,Tirupati,Chittoor



35 రోజులకు శ్రీవారి మెయిన్ హుండీ
ఆదాయం రూ. 1 కోటి, 87 లక్షల, 33 వేలు.



నాడు వైసిపి పాలనలో విధ్వంసం నేడు
కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం

# ఏపీ క్యాబినెట్ సమావేశం

## ప్రజాభీష్టం మేరకు జిల్లాల పునర్వ్యవస్థీకరణకు క్యాబినెట్ ఆమోదం



- మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు నిర్ణయం
- అన్నమయ్య జిల్లా పేరు యథాతథం, జిల్లా కేంద్రం మదనపల్లెకు మార్పు
- మొత్తం 24 కీలక అంశాలపై చర్చించి ఆమోదించిన మంత్రివర్గం
- జనవరి 1 నుంచి కొత్త మార్పులు అమల్లోకి
- ప్రజాభీష్టం మేరకు జిల్లాల పునర్వ్యవస్థీకరణకు క్యాబినెట్ ఆమోదం

ఆంధ్రప్రదేశ్, నవతరం :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేసినట్లు మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోని పలు జిల్లాల స్వరూపాన్ని మార్పులు, చేర్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయని వివరించారు. సమావేశం అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో మార్పులు జరిగాయని, 9 జిల్లాలను యథాతథంగా కొనసాగించనున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం ప్రాంతాలను కలిపి ఒక మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. అలాగే, బనగానపల్లె, అడ్డరోడ్డును కొత్త రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేయనున్నారు. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉన్నప్పటికీ, జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తున్నట్లు ప్రకటించారు. పెనుగొండ పేరును 'వాసవీ పెనుగొండ'గా మార్చే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. గత ప్రభుత్వం ఎలాంటి శాస్త్రీయత, ప్రజాభిప్రాయం లేకుండా జిల్లాల విభజన చేపట్టిందని, దానివల్ల తలెత్తిన సమస్యలను ఇప్పుడు సరిదిద్దుతున్నామని మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ విమర్శించారు. పారదర్శకంగా వ్యవహరించి ఉంటే ఈ గందరగోళం ఉండేది కాదన్నారు. పోలవరం పరిసర ప్రాంతాలతో పాటు, రాయచోటిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అనగాని తెలిపారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం

మిగతాది 2 లో...

# ప్రతీ ఒక్కరూ పాల్గొన్నాలి

'ప్రజల సేవలో ప్రభుత్వం' పేరుతో ప్రజల్లోకి వెళ్లనున్న టీడీపీ నేతలు

- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల హామీలు అమలు చేశామన్న అచ్చెన్నాయుడు
- విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం పయనిస్తోందన్న పల్లా శ్రీనివాసరావు
- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, డీఎస్సీ వంటి హామీల అమలుపై వెల్లడి

ఆంధ్రప్రదేశ్, నవతరం :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 'ప్రజల

మిగతాది 2 లో...



# ప్రజల ఇబ్బందులపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్

- బోగస్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని సూచించిన పొన్నం ప్రభాకర్
- ప్రవాసుల సమస్యల కోసం ప్రవాసీ ప్రజావాణి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- టామ్ కామ్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వెల్లడి



తెలంగాణ, నవతరం :

గల్ఫ్‌లోని తెలంగాణ ప్రజల సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. నకిలీ ఏజెంట్ల చేతిలో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని అసెంబ్లీ వేదికగా ఆయన సూచించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా, గల్ఫ్‌లో నివసిస్తున్న తెలంగాణ ప్రజల సమస్యలను పలువురు సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ

మిగతాది 2 లో...

# పాకిస్థాన్ లో కొత్త టెర్రరిస్ట్ లీడర్

హఫీజ్, మసూద్ పనికిరారని భావిస్తున్న పాక్ ప్రభుత్వం

- ముఖాలు మార్చుకుంటున్న పాకిస్థాన్ టెర్రరిజం
- తెరపైకి కొత్త ఉగ్ర నేత యాకూబ్ షేక్
- యాకూబ్ ను 2012లోనే ఉగ్రవాదిగా గుర్తించిన అమెరికా

అంతర్జాతీయం, నవతరం :

భారత్‌పై ఉగ్రదాడుల పన్నాగాలకు వేదికగా మారిన పాకిస్థాన్... పేర్లు మారుస్తూ, ముఖాలు మార్చుకుంటూ ఉగ్రవాదాన్ని కొనసాగిస్తూనే ఉంది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పరిస్థితులు కొంత మారినట్టు కనిపించినా, వాస్తవం మాత్రం మరోలా ఉంది. ఒకప్పుడు భారత్‌కు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులుగా ఉన్న హఫీజ్ సయీద్, మసూద్ అజార్ వంటి వాళ్లు ఒక్కసారిగా వార్తల నుంచి మాయమయ్యారు. వారంతా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇదే సమయంలో పాకిస్థాన్ మరో కొత్త ఉగ్ర నేతను ముందుకు తెచ్చిందన్న ఆరోపణలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో చర్చకు వస్తున్నాయి. ఆ కొత్త ఉగ్ర నేత పేరు ఖారీ మొహమ్మద్ యాకూబ్ షేక్. లష్కరే తోయిబా నుంచి ఉగ్ర శిక్షణ పొందిన ఇతడు, ఇప్పుడు స్వతంత్రంగా తనకంటూ ఓ కొత్త సంస్థను నిర్మించుకున్నాడు. ఆ సంస్థ పేరు సెంట్రల్ ముస్లిం లీగ్. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఈ సంస్థను పాకిస్థాన్‌లో ఒక రాజకీయ పార్టీగా నమోదు చేశారు. అంతే కాదు, దీనికి పాక్ సైన్యం పరోక్షంగా



# సీఎం కూడా ఫీల్ అవుతున్నారు

- అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెకు కేబినెట్ ఆమోదం
- రాయచోటిని తొలగించడంపై సీఎం చంద్రబాబు కూడా బాధపడ్డారన్న మంత్రి అనగాని
- తప్పనిసరి పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడి
- గత ప్రభుత్వ అసంబద్ధ విభజనే కారణమని విమర్శలు



ఆంధ్రప్రదేశ్, నవతరం :

అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని తొలగించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఫీల్ అయ్యారని, ఈ నిర్ణయం తీసుకుంటున్నప్పుడు ఆయన కూడా బాధపడ్డారని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. ఇది తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకున్న నిర్ణయమే తప్ప, మరొకటి

మిగతాది 2 లో...

# 'పాత బాస్' కోసమే రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టును నిలిపివేశారు

- పాత బాస్ చంద్రబాబును మెప్పించడానికే పాలమూరు ప్రాజెక్టును ఆపారన్న కేటీఆర్
- కేసీఆర్‌కు పేరు వస్తుందన్న భయంతో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపణ
- ఆర్థిక ప్రయోజనాల కోసమే జీహెచ్ఎంసీ విభజనకు కుట్ర అంటూ ఫైర్
- ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ కావడం లేదని సీఎం చెప్పగలరా అని ప్రశ్న
- కాంగ్రెస్ ప్రభుత్వంపై సర్పంచ్ ఎన్నికలే ప్రజా తీర్పు అని ఉద్ఘాటన



మిగతాది 2 లో...

# ప్రజల ఇబ్బందులపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్

విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, నకిలీ ఏజెంట్లను విశ్వసించి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రవాసుల సమస్యలను స్వీకరించడానికి ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గల్ఫ్‌కు వెళ్లే కార్మికుల సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ద్వారా విదేశాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా, వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. టామ్‌కామ్ ద్వారా మాత్రమే విదేశాలకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ సంస్థలో శిక్షణ పొంది ఇతర దేశాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. నైపుణ్యం కలిగిన యువతకు గల్ఫ్‌తో పాటు ఇతర దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టామ్‌కామ్‌ను ఏర్పాటు చేసిందని ఆయన స్పష్టం చేశారు.

## ఏపీ క్యాబినెట్ సమావేశం

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలులో వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనకు రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, కొప్పర్తి, ఓర్వకల్లు వంటి ప్రాంతాలకు పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రహదారి నిర్మాణం జరుగుతోందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి పూర్తి సహకారం అందుతోందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలా కాకుండా, పథకాలకు మహనీయుల పేర్లు పెడుతున్నామని, ఈ అంశంపై కూడా క్యాబినెట్‌లో చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పాటు, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం, విశాఖపట్నంలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు వంటి ఇతర కీలక నిర్ణయాలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## జిల్లాలో యూరియా కొరత లేదు కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా డిసెంబర్ 29 (నవతరం):** జిల్లాకు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా లో ఈ రోజు వరకు 4246 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా కి 22,368 మెట్రిక్ టన్నుల యూరియా సప్లై చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి సేల్ కౌంటర్ వద్ద షామియానా, త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఉదయం 6.00 గంటల నుండి కౌంటర్ వద్ద యూరియా సేల్స్ ప్రారంభించాలని ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు మొక్క జొన్న సాగుకు సరిపోతాయని, అవసరాన్ని బట్టి మరిన్ని సరఫరాలు కూడా క్రమం తప్పకుండా అందుతున్నాయని రైతులకు భరోసానిచ్చారు. యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా,శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కలెక్టర్ కోరారు.

## జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు...

**జమ్మికుంటడిసెంబర్ 29(నవతరం):** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ బృందం సోదాలను నిర్వహించారు. దాదాపు 8 గంటల పాటు కార్యాలయం తలుపులు మూసివేసి ప్రతి ఉద్యోగి దగ్గరి నుండి పూర్తి వివరాలు సేకరించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ మాట్లాడుతూ..కార్యాలయం లో లీవ్ రికార్డులు,ఇన్వర్డ్ రిజిస్టర్ లు సరైన పద్ధతిలో నిర్వహించడం లేదని,బిల్డింగ్ అనుమతులకు సంబంధించిన రిజిస్టర్ తో పాటు ఇన్ వార్డులో ఉన్న రిజిస్టర్,అవుట్ వార్డులో ఉన్న రిజిస్టర్లు సరిగా లేవని పేర్కొన్నారు.కోర్టుకు సంబంధించిన విషయాలలో మున్సిపల్ కార్యాలయం నుండి ఎవరు హాజరవుతున్నారని సమాచారం కూడా సరిగా లేదని బిల్డింగ్ అనుమతులకు సంబంధించిన వివరాలు సరిగా రిజిస్టర్లో పొందుపరచలేదని పేర్కొన్నారు.టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్లో ఎలాంటి రసీదులు లేకుండా ఉన్న 41,117 రూపాయలను స్వాధీనం చేసుకున్నామని వాటికి సంబంధించిన వివరాలు ఉద్యోగులు ఇవ్వలేదన్నారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగి సదానందం ఫోన్ పే వివరాలు పూర్తిగా తెలుపలేదని అవి ఎక్కడినుండి వచ్చాయి ఎవరి దగ్గర నుండి వసూలు చేశారనే వివరాలు తెలియాల్సి ఉందన్నారు.ఫోను సైతం సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.మున్సిపల్ వాహనాల పై డీజిల్ ఖర్చు ఎక్కువగా వ్రాయడంతో పాటు ఉపయోగం లో లేని వాహనాల పై డీజిల్ ఖర్చులు వ్రాశారు.వాటి పై విచారణ చేపట్టవలసి ఉందని వెల్లడించారు.పూర్తి వివరాలు రిజిస్టర్లు స్వాధీనం చేసుకొని వారం రోజుల తర్వాత తుది నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు ముందడుగు




**హైదరాబాద్ డిసెంబర్ 29(నవతరం):** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు అడుగులు పడ్డాయి.రాష్ట్రంలోని 117 మున్సిపాలిటీలు,6 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ,ప్రచురణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం (%ఖాజుజ%) సోమవారం (డిసెంబర్ 29, 2025) అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది.వార్డుల వారీగా ఓటర్ల విభజన:అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా (01.10.2025 నాటి డేటా) ఆధారంగా మున్సిపల్ వార్డుల వారీగా ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించింది.ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్ ఇదే:ఈసీఐ పోలింగ్ స్టేషన్ల డేటాను మున్సిపాలిటీల వారీగా క్రమబద్ధీకరించడం 30.12.2025 వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల డేటా విభజన 31.12.2025 మున్సిపల్ వార్డుల వారీగా ఓటర్ల జాబితా రూపకల్పన 31.12.2025 (%ణథ్రుట్%) ఓటర్ల జాబితా ప్రచురణ (అభ్యంతరాల స్వీకరణ) 01.01.2026 రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం (%ఖాదీ%/జిల్లా స్థాయి) 05.01.2026 – 06.01.2026 తుది ఓటర్ల జాబితా (%ఖీఱఅఖ్రీ =శీశ్రీశ్రీ%) ప్రచురణ 10.01.2026 జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు.ఈ జాబితాపై అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే నోటీసు బోర్డుల ద్వారా తెలియజేయవచ్చు.అన్ని సవరణల తర్వాత జనవరి 10, 2026న తుది జాబితాను విడుదల చేస్తారు.ఈ జాబితా ఆధారంగానే త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఉంటుంది.

# ప్రతీ ఒక్కరూ పాల్గొన్నాలి



సేవలో ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా రేపు, ఎల్లుండి ప్రతి నాయకుడు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ పనితీరును వివరించాలని సూచించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కొత్తగా నియమితులైన పార్లమెంటరీ స్థాయి అధ్యక్షులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంలో ఎన్నికల హామీలన్నింటినీ వేగంగా అమలు చేశామని స్పష్టం చేశారు. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేసిన కీలక పథకాల వివరాలను ఆయన తెలియజేశారు. 'తల్లికి వందనం' ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు, 'అన్నదాత సుఖీభవ' కింద 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామని వివరించారు. అదేవిధంగా 'స్త్రీ శక్తి' పథకంతో మహిళలకు, అలాగే దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని గుర్తుచేశారు. 'దీపం' పథకం కింద అర్హులైన వారికి ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తున్నామని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద రూ.50,000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. మత్స్యకారులు, ఆటో డ్రైవర్లు, చేనేత కార్మికుల సంక్షేమానికి కూడా అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే డీఎస్సీ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైందని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం ద్వారా ఇంటింటికీ చెత్త సేకరణ, రూ.4,000 కోట్లతో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గత జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయి అగమ్యగోచరంగా మారిందని విమర్శించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ఇప్పుడు విధ్వంసం నుంచి వికాసం దిశగా పరుగులు పెడుతోందన్నారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు_న్నారని వివరించారు. పార్టీ అందరికీ అవకాశాలు కల్పిస్తుందని, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ పనితీరును తెలుసుకునేందుకు 'మై టీడీపీ' యాప్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు.

# 'పాత బాస్' కోసమే రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టును నిలిపివేశారు



**తెలంగాణ, నవతరం :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 'పాత బాస్', ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబును ప్రసన్నం చేసుకునేందుకే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే మాజీ సీఎం కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే భయంతో పాటు, చంద్రబాబుకు ఆగ్రహం కలుగుతుందనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి పనులను ముందుకు సాగనీయడం లేదని ఆయన విమర్శించారు. సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, పాలమూరు ప్రాజెక్టుకు కేవలం 45 టీఎంసీల కేటాయింపులను అంగీకరించడం రాష్ట్రానికి నష్టదాయకమని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కృష్ణా జలాల్లో 299 టీఎంసీలకు అంగీకరించిందని, దాని ఆధారంగానే బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయింపులు పెంచాలని కేంద్రాన్ని కోరిందని గుర్తుచేశారు. కేసీఆర్ చిత్తశుద్ధి వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిందని, దానిపై ఎన్ని విచారణలు జరిపినా రాజకీయంగా తమకు నష్టం లేదని, నీళ్లు ఇచ్చిందెవరో ప్రజలకు తెలుసని అన్నారు. ఆర్థిక ప్రయోజనాల కోసమే, మర్చంట్ బ్యాంకర్లు, బ్రోకర్ల సలహాతో జీహెచ్ఎంసీని మూడు భాగాలుగా విభజించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని, అసెంబ్లీలో చర్చిస్తామని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై స్పందిస్తూ, నిఘా వ్యవస్థలు నెహ్రూ కాలం నుంచి ఉన్నాయని, ప్రస్తుతం ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ కావడం లేదని సీఎం కచ్చితంగా చెప్పగలరా అని ప్రశ్నించారు. సిట్‌లు, విచారణల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల ఫలితాలే కాంగ్రెస్ పాలనపై ప్రజా తీర్పు అని, రెండేళ్లలోనే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని తిరస్కరించారని ఆయన వ్యాఖ్యానించారు.

# సీఎం కూడా ఫీల్ అవుతున్నారు

కాదని ఆయన స్పష్టం చేశారు. కేబినెట్ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో అన్నమయ్య జిల్లా నూతన కేంద్రంగా మదనపల్లెను ఖరారు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఇప్పటివరకు జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి పట్టణం ఆ హోదాను కోల్పోయింది. తన నియోజకవర్గం జిల్లా కేంద్రం కాకుండా పోవడంతో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఆయన్ను ఓదార్చి, భవిష్యత్తుపై భరోసా ఇచ్చారు. రాయచోటి విషయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి బాధలో అర్థముందని అనగాని సత్యప్రసాద్ అన్నారు. అయితే, జిల్లా కేంద్రంగా రాయచోటితో కలిసి ఉండటానికి ఎవరూ ఇష్టపడటం లేదని ఆయన వివరించారు. రాజంపేట ప్రజలు తమను కడప జిల్లాలో కలపాలని, రైల్వే కోడూరు వాసులు తిరుపతి జిల్లాలో కలపాలని కోరుతున్నారని తెలిపారు. ఈ డిమాండ్ల నేపథ్యంలో జిల్లా ఐక్యతను కాపాడేందుకే, అందరికీ ఆమోదయోగ్యమైన ప్రాంతంగా మదనపల్లెను ఎంపిక చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ సర్దుబాటు చేయకపోతే జిల్లా ఉనికికే ప్రమాదం ఏర్పడేదని, అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ గందరగోళానికి గత ప్రభుత్వ అసంబద్ధ, అశాస్త్రీయ జిల్లాల విభజనే కారణమని అనగాని విమర్శించారు. ఆనాడు పారదర్శకంగా, ప్రజాభిప్రాయం మేరకు



విభజన చేపట్టి ఉంటే నేడు ఈ సమస్య ఉత్పన్నమయ్యేది కాదన్నారు. దాని ఫలితమే ఇప్పుడు మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఇబ్బందికర వాతావరణం ఏర్పడిందని అన్నారు. ఏదేమైనా, రానున్న రోజుల్లో రాంప్రసాద్ రెడ్డి ఈ బాధ నుంచి బయటపడతారని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో రాయచోటి ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తారని అనగాని భరోసా ఇచ్చారు.

# పాకిస్థాన్ లో కొత్త టెర్రరిస్ట్ లీడర్



మద్దతు ఇస్తోందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

**యాకూబ్ షేక్ నేపథ్యం** 1972లో పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్‌లో జన్మించిన ఖారీ యాకూబ్, మొదట మదర్సాలో చదువు పూర్తిచేసి మతప్రచారకుడిగా తన జీవితాన్ని ప్రారంభించాడు. అయితే క్రమంగా తీవ్రవాద భావజాలానికి లోనై ఉగ్రవాద మార్గంలోకి మళ్లాడు. 2012లోనే అమెరికా అతడిని అధికారికంగా ఉగ్రవాదిగా గుర్తించింది. అప్పట్లో అతడు లష్కరే తోయిబా కోసం పనిచేస్తున్నాడన్న ఆరోపణలు వచ్చాయి. అంతేకాదు, జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్‌తోనూ అతడికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పలు ఇంటెలిజెన్స్ నివేదికలు చెబుతున్నాయి. 2017లో దిఫా-ఏ-పాకిస్థాన్ కౌన్సిల్ తరపున ఎన్నికల్లో పోటీ చేసిన యాకూబ్ ఓడిపోయాడు. అయినా రాజకీయాల్ని, ఉగ్రవాదాన్ని కలిపి నడిపే ప్రయత్నాన్ని మాత్రం ఆపలేదు. 2025 ప్రారంభంలో ఆఫ్ఘనిస్థాన్ %-% పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన సమయంలో, యాకూబ్ తాలిబాన్ పాలనకు వ్యతిరేకంగా ఫత్వా జారీ చేశాడు. ఇదే అంశం పాక్ సైన్యానికి అతడిని దగ్గర చేసింది. అప్పటి నుంచి యాకూబ్‌కు సైన్యం అండగా నిలుస్తోందన్న ప్రచారం మొదలైంది. ఆపరేషన్ సిందూర్‌లో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 14 మంది మరణించారు. హఫీజ్ సయీద్‌కు చెందిన రహస్య స్థావరాలు కూడా ధ్వంసమయ్యాయి. ఆ తర్వాత వీరిద్దరూ పూర్తిగా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ప్రస్తుతం వారు పాక్ సైన్యం నిఘాలోనే భద్రంగా ఉన్నారని సమాచారం. ఇదే సమయంలో పాకిస్థాన్ దేశంలో తెహ్రీక్-ఇ-తాలిబాన్, బలూచ్ లిబరేషన్ ఆర్మీ వంటి ఉగ్రసంస్థలు సైన్యానికి పెద్ద సవాలుగా మారాయి. వీటిని అణచివేయడంలో పాక్ సైన్యం విఫలమవుతోంది. ఈ పరిస్థితుల్లోనే పాకిస్థాన్ మరోసారి పాత పద్ధతికే వెళ్లిందని విశ్లేషకులు చెబుతున్నారు. పాత ఉగ్రనేతలు అయిన హఫీజ్, మసూద్ ఇక పనికిరారని భావించి, వారి స్థానంలో కొత్త ముఖాన్ని ముందుకు తెచ్చే ప్రయత్నమే ఖారీ యాకూబ్ షేక్ అని అంటున్నారు. ఉగ్రవాదాన్ని రాజకీయాల ముసుగులో దాచిపెట్టి, ప్రపంచాన్ని మభ్యపెట్టే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోందన్న విమర్శలు మరింత బలపడుతున్నాయి.



# ఫిలదెల్ఫియా ఎ.జి చర్చ్ ను సందర్శించిన ఎంపీ కేశినేని శివనాథ్






**విజయవాడ నవతరం** పశ్చిమ నియోజకవర్గం సితార సెంటర్ వద్ద వున్న ఫిలదెల్ఫియా ఎ.జి చర్చ్ ను ఎంపీ కేశినేని శివనాథ్ సోమవారం సందర్శించారు. చర్చ్ కు విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ కు పుష్పగుచ్ఛం అందించి రెవ. చార్లెస్ పి.జాకబ్, రెవ.డా.ఫిలిప్ పి.జాకబ్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. "సమాజంలో శాంతి, ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించడంలో చర్చిల పాత్ర ఎంతో కీలకమైనది. ఫిలదెల్ఫియా ఎ.జి చర్చ్ చేస్తున్న సేవలు అభినందనీయం. రానున్న నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, శాంతి, సమృద్ధిని తీసుకురావాలి" అంటూ రెవ. చార్లెస్ పి. జాకబ్‌కు ఎంపీ కేశినేని శివనాథ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఫిలదెల్ఫియా ఎ.జి చర్చ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన సహకారం వుంటుందన్నారు. "ప్రజా ప్రతినిధిగా ఎంపీ కేశినేని శివనాథ్ అన్ని వర్గాల ప్రజలను సమానంగా ఆదరిస్తూ, సామాజిక ఐక్యతకు కృషి చేయడం ఆనందంగా ఉంది. ఆయనకు దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి" అంటూ రెవ. చార్లెస్ పి.జాకబ్ ఆకాంక్షించారు. అనంతరం రెవ. చార్లెస్ పి. జాకబ్‌తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ నాయకులు ఇత్తడి చార్లెస్, చాట్ల రాజశేఖర్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్.ఐ.ఆర్.డి ఎన్టీఆర్ జిల్లా అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రేగళ్ల లక్ష్మణారావు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, శాప్ డైరెక్టర్ సంతోష్ కుమార్, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ బేవర సాయి సుధాకర్, నియోజకవర్గ ఎస్సీ సెల్, తెలుగు యువత, ఐటిడిపి అధ్యక్షులు పైడిమాల సుభాషిణి, ఆర్.మాధవ, ఎమ్.చైతన్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభానీ, క్లస్టర్ ఇన్చార్జ్ సుబ్బారెడ్డి, 45వ డివిజన్ ప్రెసిడెంట్ పేరం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి షేక్ సుభానీ, డివిజన్ సీనియర్ నాయకులు మైలవరపు కృష్ణ, పూల కాంతారావు డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, బడుగు వెంకన్న, కుంచం దుర్గారావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వాడపల్లి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం

## ఏడు శనివారాల వెంకన్న వైభవం విశ్వవ్యాప్తం : కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**(నవతరం ఆత్రేయపురం )** ఆత్రేయపురం – కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ వైభవం త్వరలో విశ్వవ్యాప్తం కాబోతుందని, తిరుమల తరువాత తిరుమలలా అభివృద్ధి సాధిస్తుందని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం ఆయన అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్‌తో కలిసి వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఎంపీ, ఎమ్మెల్యేలకు వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గంటి హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఏపీ బిల్డింగ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, రాజోలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గొల్లపల్లి అమూల్య, ఆకుల రామకృష్ణ, యువ నాయకులు బండారు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం** 19 మంది సభ్యులతో ఏర్పాటైన వాడపల్లి దేవస్థానం పాలకమండలిలో చైర్మన్‌గా ముదునూరి వెంకటరాజు( గబ్బర్ సింగ్), సభ్యులుగా చలుమూరి రాంబాబు (ఆచంట), గంగవరపు పద్మావతి (ఒంగోలు), కాసా చాముండేశ్వరి (కేతరాజుపల్లి), కొల్లుబోయిన శ్రీనివాసరావు (పెద్దాపురం), పెండెం కుమారి (ర్యాలి), పెండ్యాల భవాని (పాలకొల్లు), సలాది నాగేశ్వరరావు (పెదపళ్ల), సరెళ్ళ సరిత (మోడేకుర్రు), ఏపుగంటి విజయ కుమారి (వాడపల్లి), చింతపల్లి సత్యనారాయణ (మోడుకుర్రు), తమ్మన సాయి ప్రసాద్ (కొత్తపేట), ఎల్లమల్లి చంద్రకుమారి (కొత్తపేట), కొండపల్లి రామచంద్రరావు (తెలంగాణ), శిస్టా సూర్య కుటుంబరావు (ఆత్రేయపురం), దళపర్తి శ్రీలక్ష్మి (కృష్ణా జిల్లా%–%పామర్రు), గోసాల అప్పలనరస (పాయకరావుపేట) నియమితులయ్యారు. ఆలయ ఎక్స్‌ఆఫీసియోగా వాడపల్లి సుందర శేషవతారం, ప్రత్యేక ఆహ్వానితులుగా మసకపల్లి త్రిమూర్తులు (వానపల్లి) వ్యవహరించారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు నూతన పాలకమండలితో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, ఒకప్పుడు కొత్తపేట నియోజకవర్గానికి పరిమితమైన వాడపల్లి పాలకవర్గ నియామకాలు నేడు రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరించడం ఆలయ వైభవానికి నిదర్శనమన్నారు. పాలకమండలి చైర్మన్‌గా ముదునూరి వెంకటరాజును నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి ప్రాధాన్యం కల్పిస్తూ వానపల్లికి చెందిన మసకపల్లి త్రిమూర్తులను ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు.


**అభివృద్ధి పనుల ప్రారంభం.** అనంతరం సెల్ఫీ పాయింట్‌గా అభివృద్ధి చేసిన స్వాతంత్ర సమరయోధుల స్తూపాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.80 లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే ఏపీఎస్ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్, రూ.20 లక్షలతో నిర్మించిన జలప్రసాదం కౌంటర్, రూ.9.25 లక్షలతో నిర్మించిన ప్రసాదం కౌంటర్‌లను ప్రారంభించారు. టెంపుల్ టూరిజం అభివృద్ధిలో భాగంగా వాడపల్లి ఆలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మంచి పాలకమండలి ఏర్పాటుతో భక్తులకు మరిన్ని సౌకర్యాలు, సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

















**నవతరం** అదానీ గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు సమస్యల పైన ఈరోజు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు జనరల్ బాడీ మీటింగ్ సమావేశం జరిగింది.....!...ఈయొక్క సమావేశంలో రెండు మూడువిషయాలపైన కీలకమైన తీర్మానాలు చేయడం జరిగినది......!.. ఒకటే ఎవరైతే ఇన్కమ్ టాక్స్ పెట్టుకున్న వారు రిజెక్ట్ అయిన వారు వెంటనే వారు మేనేజ్మెంట్ ఆడిటర్లతోమళ్ళీ చేయించుకోవడం.....!... రెండోది ఇన్కమ్ టాక్స్ చేసుకోవడంలో కటింగ్ అయినా బ్యాలెన్స్ డబ్బులు కోసం5వ తారీఖున గౌరవనీయులైన శ్రీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ గారితో మేనేజ్మెంట్ సమావేశమై ఈ యొక్క కటింగ్ అయిపోయిన డబ్బులు సమస్య పరిష్కరిస్తామని తీర్మానం చేయడం జరిగినది.....!... కీలకమైనతీర్మానంఈనెల 31 నేటి ముట్టడి మహాధర్నాన్నికార్మికులు అభిప్రాయంమేరకురాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ గారు అభిప్రాయాన్ని మాటనిగౌరవించే విధంగా వాయిదా వేయడం జరిగినది.....!..మాయొక్క కార్మిక సమస్యలు పరిష్కారంకానీఎడల తీవ్రమైన పరిణామాలకు పూర్తి బాధ్యత చఅదానీ గంగవరం పోర్టు మేనేజ్మెంట్చ ఇదే అని ఈ యొక్క మీటింగ్ లో జరిగిన సారాంశాలు పత్రికా ప్రకటన మరియు వాట్సాప్ గ్రూప్ ద్వారాగా ప్రజలకు ప్రతీ కార్మికుడు కుటుంబ సభ్యులకు పంపించడం జరుగుతున్నది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు గంటిపిల్లి అమ్మోరు(సలీమ్..మాద అప్పారావు..కదిరి సత్తయ్య..కదిరి సత్యారావు..పేర్ల నూకరాజు..కదిరి సత్యానందం..నొల్లి స్వామి..కొవిరి అప్పలరాజు..మోటూరు రాము..చీకటి అప్పారావు..ఓలేటి అప్పలరాజు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు...

# జర్నలిస్ట్ " తలగాపు " కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన చైర్మన్ బల్ల గిరిబాబు

***సీనియర్ జర్నలిస్ట్ తలగాపు వెంకటరమణ పుట్టినరోజు సందర్భంగా పలాస - కాశీబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు......,!.. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం చైర్ పర్సన్ ఛాంబర్ లో జర్నలిస్ట్ తలగాపు వెంకటరమణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ.. స్వీట్స్ తినిపించారు.......!***



**నవతరం పలాస:..** ఈసందర్భంగా చైర్మన్ బల్లగిరి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల నుంచి జర్నలిజం రంగంలో రాణిస్తూ, అనేక సామాజిక విశ్లేషణలతో కూడిన కథనాలు వివిధ పత్రికల ద్వారా పార్టీలకు అందించడమే కాకుండా, ఉన్నత విలువలు కలిగి ఉండడమే కాక, సామాజిక స్పృహతో అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరిచే జర్నలిస్టుగా సేవలందిస్తూ.. పలాస నియోజకవర్గ అభివృద్ధికి తగు సూచనలు సలహాలు ఇస్తూ.. అందరివాడిగా అభిమానం చూరగొనడం విశేషం అన్నారు. జర్నలిస్టుగా, సామాజిక వేత్తగా అందరి మన్ననలు పొందిన తలగాపు వెంకటరమణ మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని బల్ల గిరిబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలాస ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేవ విశ్వేశ్వరరావు ( నాని) ప్రముఖ విద్యావేత్త దానేటి కామేశ్వరరావు, డబ్బిరు నాగు, బడగల మధు, వల్లభ వైకుంఠ రావు, జర్నలిస్టు కె. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు - పాల్గొన్న అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**( నవతరం - ఆత్రేయపురం )** ఆత్రేయపురం – డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వెలసిన శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులకు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి, స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చేపట్టిన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను పరిశీలించి, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed by SIRIGIRI VARADARAJU and Published by SIRIGIRI VARADARAJU on behalf of SIRIGIRI VARADARAJU,and Printed at: Kanthi Publications, Door No:2-504/1,Adityanagar colony,Arasavalli, Srikakulam, Andhra Pradesh State,532401, India,Printed and Published and Owned by SIRIGIRI VARADARAJU Door No:18-11-12/1,Krishnanagar, Rajamahendravaram,East Godavari